# న్యాయం

- పి.జమున



"బామ్మగారూ...కొంచెం కాఫీ పొడి ఈ గ్లాసులో నాలుగు స్పూనులు యివ్వండి. సాయంత్రం మా అబ్బాయి వచ్చిన వెంటనే తెప్పించి ఇస్తానని గ్లాసు అందించారు మరకతమ్మగారు.

"సుజాత...సుజాత...ఈ గ్లాసులో కాఫీపొడి తీసుకుని వచ్చి ఆంటీకి యివ్వమ్మా!" అంటూ గ్లాసు అందించింది బామ్మ.

"అమ్మాయి పెళ్ళీడుకొచ్చింది! ఏదైనా సంబంధాలు చూస్తున్నారా?" అని అడిగింది మరకతమ్మగారు.

"ఆ...చూస్తున్నాం. అన్నీ కుదరాలి. మన స్థోమతకు తగ్గట్లుగా కూడా ఉండాలి. నాకైతే మా ఇంటికి నా మనవడు స్నేహితుడు వస్తాడు శ్రీధర్ అనే అబ్బాయి, ఆ అబ్బాయిని అడగాలని వుంటుంది. అడిగితే ఇంట్లోవాళ్ళు ఏమంటారో? ఏమో? అనే ఆలోచన కూడా వుంటుంది" అన్నారు బామ్మ.

కాఫీపొడి తీసుకుని మరకతమ్మ గారు వెళ్ళిపోయారు.

* * *

ఆఫీసు నుండి శాస్త్రి వచ్చాడు. కాఫీ యిస్తూ బామ్మ "ఒరేయ్ అబ్బాయి...మన సుజాతకు ఆ శ్రీధర్ ఈడుగావుంటాడు కదా! అడగకుండా ఎందుకు ఆలోచిస్తున్నావు?" అని అడిగింది. "మన రాజుకే శ్రీధర్‌ను ఇంటి అల్లుడును చేసుకోవడం ఇష్టంలేదట. 'నేను, శ్రీధర్ స్నేహితులం. రేపు బంధుత్వం చేసుకుంటే నేను, శ్రీధర్ ఫ్రీగా వుండలేము నాన్నా,' అని నాతో చెప్పాడు. అందుకని నేను ఆ ఉద్దేశ్యాన్ని విరమించుకున్నాను" అన్నారు శాస్త్రి. "రాజు వద్దని చెప్పాడని విరమించుకుంటే నేనేమీ చెప్పలేను, కాని బంధుత్వానికి స్నేహానికి అసలు సంబంధమే లేదూ..." అంటూ ఆవిడ తన ఉద్దేశ్యాన్ని వెలిబుచ్చారు.

* * *

మూడు సంవత్సరాల తరువాత...

సుజాతకు సంబంధాలు రావడం లేదని, రాజుకు పెళ్ళి చేయాలని అనుకుంటున్నారు . ఇంట్లోవాళ్ళు.

ఒకరోజు బామ్మ వడియాలు పెట్టడాన్కి మేడమీదకు వెళ్ళి వడియాలు పెడ్తూ, మరకతమ్మతో పిచ్చాపాటి కబుర్లు అయిన తరువాత, "ఏమండీ...మరకతమ్మగారు... ఎక్కడైనా మా రాజుకు సంబంధం వుంటే చెప్పండి. వాడికి పెళ్ళి చేసేస్తాం. సుజాతకు ఆలస్యం అయ్యేట్లున్నది. రాజుకు పెళ్ళి వయస్సే. ఉంటే చెప్పండి. ఎల్.ఐ.సి.లో యు.డి.సి.గా చేస్తున్నాడు. అమ్మాయి ఉద్యోగం చేస్తున్నా ఫరవాలేదు. చదువుకుని ఉద్యోగం లేకపోయినా ఫరవాలేదు అంది బామ్మ.

"మీ ఇంట్లో అద్దెకున్నారే!.." లత వాళ్ళు. వాళ్ళింటికి రోజూ ఒక ముసలాయన వస్తారు. ఆయనకు ఒకతే కూతురు. ఆ అమ్మాయి, ఈ లత ఇద్దరు స్నేహితులు. ఆ అమ్మాయి ఎప్పుడైనా వస్తుంది. ఈసారి వచ్చినప్పుడు చెప్తాను. మీ రాజుకు ఈడుగా కూడా వుండవచ్చు" అని చెప్పారు మరకతమ్మగారు.

* * *

అనుకున్న విధంగా నాలుగు రోజులకు లత ఇంటికి ఆ అమ్మాయి వచ్చింది.

"సుజాత...సుజాత" బామ్మ కేక.

"లత ఇంటికి ఆ అమ్మాయి వచ్చిందట. సందులో పనివున్నట్లుగ వెళ్ళినట్లుగ వెళ్ళి చూడవే!" అన్నారు బామ్మ.

"ఏ అమ్మాయీ...ఏమిటీ బామ్మా? నాకేం అర్థం కావడం లేదూ" అంది సుజాత.

"అప్పుప్పు...నీతో చెప్పడమే మరిచానా? రాజుకు ఏదైనా సంబంధం వుంటే చూడమని చెప్పాను మరకతమ్మగారితో. అదే విషయం. నీవు వెళ్ళి చూచిరా. తరువాత అన్నీ తీరిగ్గా మాట్లాడుకుందాం" అన్నారు బామ్మ.

బామ్మా! నేనేమి సందులో నుండి చూడను. మన గేటు దగ్గర నిల



## మత్తుప్రియులకు శుభవార్త!

సంపూర్ణ మద్యపాన నిషేధం విధించడంతో మత్తు దొరక్క తెగ ఇబ్బంది పడిపోతున్న మందుబాబులకు ఇది నిజంగా శుభవార్తే! భూగర్భ జలాలు ఇంకా పూర్తిగా ఇంకిపో లేదు కాబట్టి ప్రస్తుతానికి మందు బాబులకు మత్తు ఉచితమే! పైసా ఖర్చు చెయ్యకుండా పుష్కలంగా మత్తు పొందవచ్చునని చికాగో విశ్వవిద్యాలయ పరిశోధకులు ఇటీవల జరిపిన అధ్యయనంలో వెల్లడైంది మరి! అదెలా అంటే- వెరీ సింపుల్! కాస్తంత ఎక్కువగా నీరు తాగేస్తే సరి!! నీటిని ఎక్కువగా తాగడం

వల్ల మత్తు రావడం ఖాయమని వారి పరిశోధనల్లో బయటపడింది. ఇలా పొందిన మత్తు ఒక్కోసారి ప్రాణాపాయానికి కూడా దారి తీయవచ్చునంటూ వారు హెచ్చరిస్తున్నారు కూడా! నీటిని విపరీతంగా తీసుకోవడం వల్ల మత్తు కలగడం, ఆ మత్తులోనే ఒళ్ళు తూలడం, ఆ మత్తు ఎక్కువై శరీరం మెలికలు తిరిగిపోవడం, ఆ నేపథ్యంలోనే అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోవడం జరిగిపోతుందన్న చేదు నిజాన్ని వారు చల్లగా చెబుతున్నారు. ఈ దశలో ఒక్కోసారి ప్రాణాపాయం కూడా సంభవించవచ్చునని వారు తమ పరిశోధనలో కనిపెట్టారు. శరీరంలో నీటి శాతం అసాధారణంగా పెరిగితే మానసిక వ్యాధి రావడానికి అవకాశాలేమైనా వున్నాయా? అన్న విషయాన్ని గురించి శాస్త్రజ్ఞులు పరిశోధిస్తున్నారు.

— మల్లాది

## దా"బుణ" కథ

పృధ్వ్యాపస్తేజో వాయురాకాశః అన్నారు పంచ భూతాలలో అప్పు ఒకటి. జీవితంలో ఒక్కసారైనా అప్పులో కాలు వేయనివాడు వుండడు. ప్రపంచంలో ప్రజల నుంచో యితర దేశాల నుంచో అప్పు చెయ్యని దేశమంటూ వుండదు. అప్పుడప్పుడు పేపర్లలో దర్శనమిస్తూంటాడే, అప్పు ఎలా తీసుకోవాలనే విషయంలో రీసెర్చ్ చేసి తెల్లగడ్డం, తలపాగా ధరించిన మన్‌మోహనుడు విమానమెక్కాడంటే అప్పులే అప్పులు. అప్పిచ్చువాడు లేని ఊళ్ళో అడుగుపెట్టద్దన్నాడు వెనకటి కొక పెద్దమనిషి. సింహాచలం మీద వెలసిన దేవుడి పేరేమిటి 'అప్పలస్వామి'. కృష్ణదేవరాయలు తిమ్మరుసునేమనేవాడు? ఖజానా నిండుకోంగానే "అప్పాజీ" అని పిలిచేవాడు. ఆయనలక్కడా అక్కడా అప్పుచేసి తెచ్చి ఖజానా నింపేవాడుట. పచారీ షాపులలో ఎదురుగా కనపడేది ఏమిటి "అప్పు రేపు". అంటే అప్పు అడగడం గురించి గుర్తుచేయడమేగా. ఇంతకీ ఓ టెన్ కొట్టండి. చూసారా మిమ్మల్నే అడిగేసాను.

— విష్ణుభొట్ల బాబు

బడితే ఆ అమ్మాయి అటువైపు నుండి ఇంటికి వెళ్ళాలి. అప్పుడు చూస్తాను"అంటూ గేటు దగ్గ నిలబడింది సుజాత.

లత ఆమెను పరిచయం చేయబోయి, ఆశ్చర్యంగా ఆగిపోయింది. 'నేను, నీ స్నేహితురాలు ఇంతకు ముందు టైప్ నేర్చుకునేందుకు ఒకే అవర్‌లో ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్ళేవాళ్ళం" అంటూ నవ్వుతూ,"ఇప్పుడే వస్తాను... బామ్మతో చెప్పి వస్తానని లోపలకి వెళ్ళి, "బామ్మా, నేను, లత, దుర్గ ముగ్గురం అలా వెళ్ళివస్తాం బామ్మా!" అందీ.

"దుర్గ ఎవరు?"అంది బామ్మ ఆశ్చర్యంగా.

"వచ్చిన తరువాత అన్నీ చెబుతాను బామ్మా" అంటూ నవ్వుతూ...గేటు తలుపు వేసుకుని వెళ్ళింది సుజాత.

* * *

గ్రౌండ్‌లో ఏవేవో కబుర్లు అయిన తరువాత లత, "సుజాతా! నీకు ఒక విషయం తెలుసా!

వీళ్ళ నాన్నగారు, మీ అన్నయ్య రాజూ ఈ మధ్య బస్ పాస్‌కుగాను వెళ్ళినపుడు ఒకరినొకరు కలిశారట. కబుర్లలో రాజు చెల్లెలు నీవని, నీవు, దుర్గ ఇన్‌స్టిట్యూట్‌లో ఫ్రెండ్స్ అని చెప్తూ, మాటల్లో 'విషయాలు తెలిసాయి కదా బాబు, మా అమ్మాయికి పెళ్ళి సంబంధాలు చూస్తున్నాను. ఏదీ క్లిక్ కావడం లేదు. నాకా తిరిగే ఓపిక లేదూ, నీవు చేసుకోకూడదూ' అని అడిగారట.

'నాకేమీ అభ్యంతరం లేదు. చేసుకుంటానని మాట యిచ్చాడట నీవేమంటావు? సుజాత! నీ అభిప్రాయం చెప్పు." అని అడిగింది లత. "ఆలోచించుకుని విషయం నాన్నగారితో బామ్మతో చెప్పి ఆ తరువాత నీకే కబురు పంపుతానని" చెప్పి వచ్చింది.

'అన్నయ్య దుర్గను ఎప్పుడు చూచాడు? మనిషిని చూడనైనా చూడకుండా చేసుకుంటానని మాట కూడ యిచ్చాడంటే, ఎప్పుడో చూచి వుంటాడు అనే అనిపిస్తుంది'అనుకుంటూ ఇంటికి వచ్చింది.

* * *

"బామ్మా...బామ్మా...అన్నయ్య ప్రక్కింటికి వచ్చే అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానని తన తండ్రికి మాట యిచ్చి నాలుగు రోజులైనదట. మనతో మాత్రం దుర్గను చేసుకోవాలని అనుకున్నట్లు చెప్పనే లేదు బామ్మ...అంది అంటూ "బామ్మ... నాకు మాత్రం అన్నయ్య దుర్గను చేసుకోవడం యిష్టం లేదు. స్నేహం బంధుత్వం కావడం నాకు యిష్టం లేదు బామ్మా! నా ఉద్దేశ్యం చెప్పాను. నీ యిష్టం"అని లోపలికి వెళ్ళింది సుజాత చాలా సీరియస్‌గా.

భోజనాల దగ్గర బామ్మ అన్నయ్యతో, "రాజూ...నీవు దుర్గను పెళ్ళి చేసుకోవడం సుజాతకు ఇష్టంలేదట. వాళ్ళిద్దరూ స్నేహితులట. పెళ్ళి అయితే వదిన ఆడపడుచులౌతారట. అందుకని ఆలోచించుకుని నీ ఉద్దేశాన్ని మార్చుకో"అన్నది బామ్మ.

"బామ్మా! స్నేహం బంధుత్వం అయితే మంచిదే కదా! బామ్మా..." అంటూ నోట్లో ముద్ద వేసుకోబోతూ ఆగిపోయాడు.

"లేమరా...ఆ అమ్మాయిని చేసుకోవడానికి లేదు. అయినా ఎక్కడో బస్ పాస్ తీసుకోవడానికి వచ్చి ఇద్దరూ కలుసుకోవడం మాట్లాడుకోవడం మాట యిచ్చేయడం అంతా నీయిష్టమేనా? వచ్చి నన్ను, బామ్మను అడగాలి. అదేమీ లేకుండా ఏమిటీ ఈ పనులు. నాకు నచ్చలేదు...అయినా మూడు సంవత్సరాల క్రితం మనింటికి వచ్చే శ్రీధర్‌ను మన సుజాతకు అడుగుదాం అంటే, స్నేహం బంధుత్వం చేసుకోవడం ఇష్టంలేదు నాన్నా...అంటే నేను నా ఉద్దేశాన్ని మార్చుకున్నాను. ఇప్పుడు నీవు సుజాత చెప్పినట్లు అమలుపరచవలసిందే! నీకైతే ఒక న్యాయం సుజాతకైతే ఒక న్యాయమా?"అని అడిగారు శాస్త్రిగారు.

ఏమీ చెప్పలేక రాజు చేతులు కడుక్కుని వెళ్తూంటే,

"ఆగూ...వెళ్ళి దుర్గ తండ్రితో మనకు ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యం లేదని చెప్పిరా!" అంటూ ఆయన చేతులు కడుక్కుని లోపలికి వెళ్ళారు.